


DD9 వార్త
తెలుగు దినపత్రిక

‘ఉస్తాద్ భగత్ సింగ్’ సెన్సార్ పూర్తి..
రన్‌టైమ్, అసలు సవాల్ ఏంటో తెలుసా?




సంపుటి : 01 సంచిక : 201 హైదరాబాద్, మార్చి, బుధవారం 11, 2026 పేజీలు : 06 వెల : 3.00

# లక్షల గొంతుకల పోరాటం..
# 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం

## మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్

**మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ స్పెషల్ పోస్టు**
**తెలంగాణ ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి**
**నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య**
**ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన ‘మిలియన్ మార్చ్’కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ..మిగతా 2లో



# కుంభమేళా తరహాలో పుష్కరాలు



**ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**
**‘గోదావరి పుష్కరాలు 2027’పై క్యాబినెట్ చర్చ**
**సమావేశానికి హాజరైన మంత్రులు**
**శాశ్వత ప్రతిపాదికన పనులకు నిర్ణయం**
**తెలంగాణ బ్రాండ్ మార్మోగేలా ఏర్పాట్లు**
**పుష్కరాల నిర్వహణ తేదీలు ఖరారు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** కుంభమేళా తరహాలోనే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని ‘గోదావరి పుష్కరాలు 2027’ క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. ‘తెలంగాణ బ్రాండ్’ మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ ..మిగతా 2లో



# ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు

**ఫోన్ టాపింగ్ కేసులో కీలక పరిణామం**
**ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో ఊరట**
**షరతులతో కూడిన బెయిల్ మంజూరు**
**మధ్యంతర బెయిల్‌ను రెగ్యులర్‌గా మార్పు**
**ముగింపు దశకు చేరుకున్న కేసు విచారణ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాజకీయాల్లో పెద్ద సంచలనంగా మారిన ఫోన్ టాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఊరట కలిగించింది. మంగళవారం జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ మహాదేవన్‌ల ధర్మాసనం ఆయన మధ్యంతర బెయిల్‌ను ..మిగతా 2లో

# భవిష్యత్తు మీ చేతుల్లోనే

**ఇరాన్ ప్రజలకు నెతన్యాహు సందేశం**
**రాజకీయాన్ని మార్చుకోవాలని పిలుపు**
**నిరంకుశ పాలనకు ముగింపు పలకాలని సూచన**
**ఇరాన్‌కు స్వేచ్ఛాయుత జీవనమే లక్ష్యమని వెల్లడి**
**సైనిక చర్యలతో బలహీనపడ్డ ఇరాన్ పాలన**

**ఇజ్రాయెల్, (డిడి9 వార్త):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్ రాజకీయ భవిష్యత్తు పూర్తిగా ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ప్రజలపై ..మిగతా 2లో



# సంబంధం లేని క్రషర్‌పై ఆరోపణలు

**వాళ్లకు ఎలా బుద్ధి చెప్పాలో తెలుసు**
**మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు**
**వెలుగుమట్లలో 410 కుటుంబాలకే ఇల్లు**
**330 మంది బోగస్ అని వెల్లడి**
**ఏప్రిల్ 1 నుంచి రెండో దశ ఇండ్లు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ప్రత్యర్థులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై అరిసె, మొరిగే వాళ్ళకు రాయితో ఎలా కొట్టాలో ఎలా గొలుసు పెట్టి కట్టెయ్యాలో తెలుసు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఓఆర్ఆర్ పక్కన నాకు సంబంధం లేని క్రషర్ పై తనపై హరీశ్ రావు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ క్వారీ తనది కాదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. ‘నాకు క్రషర్ నడిపే ఓపిక లేదు.. అది నా క్రషర్ కాదు.వాళ్ళు చెప్తున్నది తిరుమల క్రషర్ గురించి. వేస్ట్ క్రష్ చేసి సప్లై చేసే లైసెన్స్ వారికి ఉంది. ఆ క్రషర్ కంపెనీ ..మిగతా 3లో

# నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు

**వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత**
**అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం**
**ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పేదల కోసం గళమెత్తిన తనను ఒక ఉగ్రవాదిలా భావించి అరెస్ట్ ..మిగతా 2లో

# నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏమిటి?




**హైదరాబాద్, (డిడి9 వార్త):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగునీటి కాలువ పనుల కోసం ఆందోళన బాట పట్టిన రైతులను పోలీసులు అరెస్టు చేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. తమ పొలాలకు నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం

**రంగనాయక్ సాగర్ పనులను వెంటనే పూర్తి చేయాలని బండి సంజయ్ డిమాండ్**
**పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శ**
**పనులు పూర్తయి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని వ్యాఖ్య**

# తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ కొరత

**హోటళ్ల యజమానుల ఆందోళన**
**రెస్టారెంట్లకు నిలిచిన సరఫరా**
**ప్రధాన నగరాల్లో మూతపడ్డ హోటళ్లు**
**గ్యాస్ కొరత మరింత పెరిగే అవకాశం**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ల కొరత పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా హోటళ్లు, రెస్టారెంట్లకు గ్యాస్ సరఫరా నిలిచిపోవడం వలన వ్యాపారం నిలిచిపోవడానికి గడచిన కొన్ని రోజుల్లోనూ ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని ..మిగతా 2లో



# కుంభమేళా తరహాలో పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ తొలి సమావేశంలో సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

పుష్కర నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణను సమీక్షించి... అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందని మంత్రులు అన్నారు. అదే స్ఫూర్తితో మరింత రెట్టించిన ఉత్సాహంతో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని వేద పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు తరలి వచ్చే అవకాశముందని, అందుకు అనుగుణంగానే గోదావరి ప్రవహించే జిల్లాల్లో... ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ... 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ప్రత్యేకంగా ఎంపిక చేశామని మంత్రులు అన్నారు.

గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా చోట్ల క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను ప్రత్యేకంగా రూపొందిస్తున్నామని మంత్రులు అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించేలా ముమ్మర కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ నెల చివరి నాటికి డీపీఆర్ లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. తొలి దశలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు రద్దీ అధికంగా ఉండే తొమ్మిది ప్రాంతాలను 'టైర్ - 1' కింద ఎంపిక చేశామన్నారు. సమన్వయలోపం తలెత్తకుండా గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్, శాఖల వారీగా నోడల్ అధికారులను నియమిస్తామన్నారు.

ప్రతి ఘాట్ దగ్గర ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఎమర్జెన్సీ రూట్, అత్యాధునిక వైద్య సౌకర్యాలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. పుష్కర ఏర్పాట్లలో రాజీపడే ప్రసక్తే లేదని, పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అత్యంత పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు,



పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి సమగ్ర రోడ్ల అనుసంధానం కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే విధంగా ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కోసం ఎంత మేర నిధులు అవసరమో ఆర్థిక పరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. బాసర, భద్రాచలం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వంటి ప్రసిద్ధ క్షేత్రాలే కాకుండా మధ్యలో ఉన్న ఇతర ప్రముఖ దేవాలయాలకు కూడా సౌకర్యవంతమైన రోడ్ల కనెక్టివిటీ కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రధాన రహదారులతో దేవాలయాలను అనుసంధానం చేస్తూ ఒకేసారి సమగ్ర ప్రణాళిక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాసర దేవాలయానికి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఆమోదం ఉన్నందున, భద్రాచలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ ను కూడా ఈ కమిటీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తీసుకోవాలని అన్నారు.



## లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం

మొదటిపేజీ తరువాయి

ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు. ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు. "స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు. నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుప కంచెలు ఏవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయి" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. స్వరాష్ట్రం కోసం లక్షల గొంతుకలు ట్యాంక్‌బండ్‌పై ఏకమై నినదించిన అద్భుత పోరాటానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన పోస్టుకు ఆనాటి మిలియన్ మార్చ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను జతచేశారు. "తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

## ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు

మొదటిపేజీ తరువాయి



రెగ్యులర్ బెయిల్‌గా మార్చింది.కోర్టులో తెలంగాణ ప్రభుత్వ తరపున ఉన్న న్యాయవాది సిద్ధార్థ లూత్రా వివరించినట్టుగా, కేసు విచారణ దాదాపు ముగింపు దశకు చేరింది. మరో రెండు వారాల్లో సప్లిమెంటరీ ఛార్జ్ షీట్ దాఖలు చేయనున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభాకర్ రావుకు నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు చేయడం జరుగింది.

కేసు ప్రారంభ దశలో ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లడం, ఆ తర్వాత ఆయనపై లుక్ అవుట్ నోటీసులు జారీ అవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆరోగ్య పరిస్థితుల కారణంగా అరెస్ట్ నుండి రక్షణ కల్పిస్తే విచారణకు సహకరిస్తానని ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ప్రభాకర్ రావు భారత్‌కు తిరిగి వచ్చి సిట్ అధికారులు ముందు హాజరయ్యారు.అయితే, బెయిల్ మంజూరిచేసే సమయంలో కోర్టు కొన్ని కఠిన షరతులు కూడా విధించింది. ప్రభాకర్ రావు తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో సరెండర్ చేయాలి, ట్రయల్ కోర్టు ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ళకూడదు. అలాగే, కేసులోని సాక్షులను ప్రభావితం చేయకూడదు, డిజిటల్ ఆధారాలను టాంపర్ చేయకూడదు. ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే బెయిల్ రద్దు చేయాల్సి వస్తుందని ధర్మాసనం హెచ్చరించింది.

విచారణలో ప్రభాకర్ రావు పాత సెల్ ఫోన్లు, కంప్యూటర్‌లలోని డేటా విషయంలో సరిగ్గా సహకరించడం లేదని ప్రభుత్వం గతంలో వాదించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో కస్టడీ అవసరం లేదని సుప్రీంకోర్టు నిర్ణయించింది. రాబోయే రోజుల్లో దాఖలు చేయబోయే సప్లిమెంటరీ ఛార్జ్ షీట్‌లో ఆయన పాత్ర మరింత స్పష్టమవుతుంది.ఈ కేసు తెలంగాణ రాజకీయాల్లో మరియు ప్రజాసంఘంలోని హైప్రొఫైల్ వ్యవహారాల్లో పలు చర్చలకు దారితీస్తుంది. బెయిల్ మంజూరు చేసినప్పటికీ, కోర్టు విధించిన కఠిన షరతులు ప్రభాకర్ రావు పరిస్థితిని పక్కన పెట్టకుండా విచారణ కొనసాగించబడుతుందని స్పష్టం చేస్తున్నాయి.

## నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు

మొదటిపేజీ తరువాయి

చేశారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు.

హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కవిత, వెలుగుమట్లలో పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను అధికారులు కర్కశంగా కూల్చివేసిన తీరును తప్పుబట్టారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చేవి అని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను పెద్దలకు కట్టబెట్టేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కూల్చివేసిన చోటే మళ్లీ ఇళ్లను నిర్మించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న తీరును గమనించాలని కవిత సూచించారు. ఈ అన్యాయంపై ఆయనకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. బాధితుల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉన్నారని, పరీక్షల సమయంలో వారిని రోడ్డున పడేయడం కలెక్టర్, జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ఆమె నిలదీశారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, అవసరమైతే కోర్టులో పిల్ వేసి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.




## నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏమిటి?

మొదటిపేజీ తరువాయి



ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలాలకు సాగునీరు అందించే 11వ ప్యాకేజీ (ఎల్ఎం 4, ఎల్ఎం 6) కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కాలువ పనుల కోసం రూ. 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా, ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై బండి సంజయ్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ పనులు గనుక పూర్తయి ఉంటే దాదాపు 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ ఒక 'రైతు ద్రోహి' అని ఆయన ఘాటుగా విమర్శించారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ వైఫల్యాల వల్లే రైతులు పంటలు నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా నిలిచిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. రైతులపై అక్రమ కేసులు నమోదు చేస్తే ఊరుకునేది లేదని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని హెచ్చరించారు. రైతుల డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీ అండగా ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి కాలువ పనులు ప్రారంభించకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ కొరత

మొదటిపేజీ తరువాయి

దృష్టిలో పెట్టుకుని పెట్రోలియం కంపెనీలు తమ డీలర్లకు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించాయి. దీంతో, యజమానులు తీవ్ర ఆందోళనలో పడిపోయారు.

ప్రధాన నగరాల్లో ఇప్పటికే కొన్ని హోటళ్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. ముంబయి, దిల్లీ, బెంగళూరులో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాలపై కూడా ప్రభావం చూపుతుందని హోటల్ యజమానులు చెబుతున్నారు.విశాఖలో పరిస్థితి తక్కువగా ఉందని, కానీ గ్యాస్ కొరత మరింత పెరిగే అవకాశం ఉందని విశాఖ హోటల్ మర్చంట్ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. స్థానికంగా ఇప్పటికే బ్లాక్ మార్కెట్ ద్వారా కొంత సరఫరా జరుగుతున్నప్పటికీ, సమస్య కొనసాగితే హోటళ్ల నిర్వహణ మరింత కష్టంగా మారుతుంది. హోటల్ యజమానులు ఇప్పటికే కలెక్టర్‌కి సమస్యను తెలుపుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యపై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణలో కూడా పరిస్థితి దీర్ఘకాల సమస్యగా మారేలా ఉంది. తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి చెప్పారు, ప్రభుత్వం ప్రత్యామ్నాయాలు చూపకుంటే రాష్ట్రవ్యాప్తంగా హోటళ్ల బంద్ చేసుకునే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లో అత్యవసర సమావేశం నిర్వహించి, దేశంలో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా ఎల్పీజీ గ్యాస్ దిగుమతులు తగ్గడం పై ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరతతో హోటల్ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ కూడా గ్యాస్ సరఫరా సమస్యను గుర్తించి, హాస్టళ్ల యజమానులు ఆచితూచి వ్యవహరించాలని సూచించింది. సమస్య పరిష్కారం వచ్చే వరకు వంటవ్యవహారాలు పరిమితంగా నిర్వహించాలని, అన్ని హాస్టళ్లలో ప్రత్యామ్నాయ వంట పద్ధతులను అమలు చేయాలని సూచించారు.హోటల్ యజమానులు, పరిస్థితి త్వరగా సాధారణం కాకపోతే, వ్యాపారం నిలిచిపోవడం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## భవిష్యత్తు మీ చేతుల్లోనే

మొదటిపేజీ తరువాయి



అమలవుతున్న నిరంకుశ పాలనకు ముగింపు పలకాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. అయితే ఆ మార్పు బయట నుంచి బలవంతంగా రాకూడదని, అది ఇరాన్ ప్రజల పోరాటం ద్వారానే సాధ్యమవుతుందని నెతన్యాహు వ్యాఖ్యానించారు.మంగళవారం ఇజ్రాయెల్‌లోని నేషనల్ హెల్త్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్శనలో ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖ మంత్రి హైమ్ కాట్జ్ కూడా ఆయనతో కలిసి పాల్గొన్నారు. యుద్ధ పరిస్థితుల్లో అత్యవసర వైద్య సేవల నిర్వహణ, సైనిక చర్యల సమయంలో తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు ప్రధానికి వివరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నెతన్యాహు, ఇరాన్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా నిరంకుశ పాలనలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛతో కూడిన జీవనం కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇరాన్ ప్రజలు తమ భవిష్యత్తును స్వయంగా నిర్ణయించుకునే హక్కు కలిగి ఉన్నారని, వారు ఆంక్షల నుంచి బయటపడేందుకు శక్తిని పొందాలని ఇజ్రాయెల్ ఆశిస్తున్నదని పేర్కొన్నారు.ఇజ్రాయెల్ ఇప్పటివరకు చేపట్టిన సైనిక చర్యల వల్ల ఇరాన్ పాలక వ్యవస్థ బలహీనపడిందని ఆయన అన్నారు. ఈ చర్యలు ఇక్కడితో ఆగబోవని, అవసరమైతే మరిన్ని చర్యలు కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమ లక్ష్యం యుద్ధం మాత్రమే కాదని, ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొల్పడమని చెప్పారు.

నెతన్యాహు వ్యాఖ్యల ప్రకారం, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య పరిమితం కాని సమస్యగా మారింది. ఇది మొత్తం పశ్చిమాసియా ప్రాంత స్థిరత్వంపై ప్రభావం చూపుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ ప్రజలు స్వేచ్ఛను సాధిస్తే అది ప్రాంతీయ రాజకీయాల్లో పెద్ద మార్పుకు దారితీస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్శనలో భాగంగా ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ మోషే బార్ సిమాన్ టోవ్, ప్రస్తుతం కొనసాగుతున్న సైనిక చర్యల నేపథ్యంలో ఆరోగ్య రంగం ఎలా స్పందిస్తున్నదో వివరించారు. ముఖ్యంగా "ఆపరేషన్ రోరింగ్ లయన్" పేరిట జరుగుతున్న చర్యలలో భాగంగా అత్యవసర వైద్య సేవలు, ఆసుపత్రుల సిద్ధత వంటి అంశాలను ప్రధానికి తెలియజేశారు.

ఇదిలా ఉండగా, యుద్ధ పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా చేసిన ప్రకటనలను పూర్తిగా తిరస్కరించింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించే అధికారం తమకే ఉందని స్పష్టం చేసింది.ఇరాన్ సైనిక విభాగానికి చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఈ విషయంపై ప్రకటన విడుదల చేసింది. యుద్ధం ముగింపు గురించి అమెరికా చేసే వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుతం ప్రాంతీయ పరిస్థితులపై నియంత్రణ తమ సాయుధ దళాల చేతిలో ఉందని తెలిపింది.

అమెరికా లేదా ఇతర దేశాలు ఈ యుద్ధాన్ని ఎప్పుడు ముగించాలో నిర్ణయించలేవని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో ఎదుర్కొన్న పరాజయాలను దాచిపెట్టడానికి ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని కూడా ఐఆర్‌జీసీ ఆరోపించింది.ఇంతకు ముందు ట్రంప్ పశ్చిమాసియా పరిస్థితులపై మాట్లాడినప్పుడు యుద్ధం త్వరలో ముగిసే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై జరుగుతున్న సైనిక చర్యలు ఇప్పటికే విజయవంతంగా సాగుతున్నాయని చెప్పారు. గతంలో ఊహించిన దానికంటే వేగంగా యుద్ధం ముగిసే అవకాశముందని తెలిపారు.

ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం, ఇరాన్ సైనిక సామర్థ్యం తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ నౌకాదళం, వాయుసేన, కమ్యూనికేషన్ వ్యవస్థలు గణనీయంగా బలహీనపడ్డాయని చెప్పారు. ఇరాన్ క్షిపణి వ్యవస్థలు కూడా తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే కొన్ని గంటల తరువాత ట్రంప్ తన వ్యాఖ్యలను కొంతవరకు సవరించారు. మరో కార్యక్రమంలో మాట్లాడుతూ, అమెరికా యుద్ధంలో పైచేయి సాధించినప్పటికీ ఇంకా పూర్తి విజయాన్ని అందుకోలేదని చెప్పారు. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు సైనిక చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణ కూడా చోటు చేసుకుంది. ఇద్దరు నేతలు దాదాపు గంటసేపు పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని రష్యా ప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ వెల్లడించింది .ఈ సంభాషణలో ప్రధానంగా పశ్చిమాసియా పరిస్థితులు, ఇరాన్‌పై జరుగుతున్న సైనిక చర్యలు వంటి అంశాలు చర్చకు వచ్చాయని సమాచారం. యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు కొన్ని ప్రతిపాదనలు పుతిన్ చేసినట్లు క్రెమ్లిన్ పేర్కొంది.ఈ చర్చలో యుద్ధానికి దౌత్యపరమైన పరిష్కారం కనుగొనే అవకాశాలపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు వెల్లడించారు. దీర్ఘకాలిక ఘర్షణ ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పుగా మారవచ్చని కూడా చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.ఈ ఫోన్ సంభాషణలో ఉక్రెయిన్ యుద్ధం అంశం కూడా చర్చకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే వెనెజువెలా పరిస్థితుల గురించి కూడా ఇద్దరు నేతలు మాట్లాడినట్లు వెల్లడించారు.

ఇదిలా ఉండగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా మరియు ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలను రష్యా తీవ్రంగా విమర్శించింది.ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ప్రపంచ రాజకీయాలపై ప్రభావం చూపుతున్నాయి.

# సంబంధం లేని క్రషర్‌పై ఆరోపణలు



మా కంటైనర్ తీసుకువెళ్ళింది. దానిపై ఉన్న పేరును తొలగించినట్లు ఉన్నారు. దానిని పట్టుకుని పిచ్చి వాగుడు వాగుతున్నారు'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. వెలుగుమట్లలో 410 మంది నిజమైన వారు ఉన్నారని అన్నారు. మిగిలిన 330 మంది బోగస్ అని తేలింది అని చెప్పుకొచ్చారు. 410 మందికి త్వరలోనే స్థలాలు, ఇండ్లు ఇస్తాం అని ప్రకటించారు. అసలైన బాధితులకు అర్హులకు త్వరలో ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు జాబితా రెడీ అయ్యిందిఅని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు తనపై పిచ్చి మాటలు మాట్లాడుతున్న వారికి అసెంబ్లీలో గట్టిగా సమాధానం చెబుతా అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

మరోవైపు రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారి ప్రజాజీవితంలోని అనుభవం, నిబద్ధత, ప్రజా సేవ పట్ల వారికున్న అంకితభావం తెలంగాణ గళాన్ని పార్లమెంటు సాక్షిగా బలంగా వినిపించడానికి ఎంతో దోహదపడతాయని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

'రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తోంది. ఈ పథకం రాష్ట్ర చరిత్రలో ఒక బెంచ్ మార్క్‌గా నిలవబోతోంది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలో హౌసింగ్ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.'ఏప్రిల్ 1 నుంచి రెండోదశ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం కానుంది. మొదటి దశలో రాష్ట్రమంతటా గ్రౌండింగ్ కాని (20 శాతం) లబ్ధిదారుల సమ్మతి తీసుకొని, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీల సూచనల మేరకు మార్చి 31 నాటికి లక్ష ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలి'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.

'ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచిత ఇసుక సరఫరా చేస్తోంది. లబ్ధిదారులకు ఇసుక లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.మహిళా సంఘాల ఆధ్వర్యంలో బ్రిక్ యూనిట్లు, ప్రతి మండలంలో ఒకటి లేదా రెండు యూనిట్లు ఏర్పాటు చేయాలి'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.'నిర్మాణ సామాగ్రి ధరల భారం లబ్ధిదారులపై పడకుండా జిల్లా స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పని చేయాలి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాక ఒకటి లేదా రెండు విడతల్లో చెల్లింపులు జరిగిన తరువాత, వివిధ కారణాలతో చెల్లింపులు ఆగిపోతే..అటువంటి చెల్లింపులను తక్షణమే క్లియర్ చేయకపోతే అధికారులపై చర్యలు తప్పవు. రెండో దశలో ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి.ఏ సంక్షేమ పథకం విజయవంతం కావాలంటే ముఖ్యమంత్రి, మంత్రి, కార్యదర్శి మాత్రమే ప్రయత్నించడం సరిపోదు సంబంధిత శాఖలోని ప్రతి అధికారి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పని చేసినప్పుడే కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడానికి అధికారులంతా అంకితభావంతో పని చేయాలి'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# బీర్కూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**బీర్కూర్, మార్చి 10 (డిడి9 వార్త):**

కామారెడ్డిజిల్లా బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం జర్నలిస్టుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని జర్నలిస్టులందరూ పాల్గొన్న ఈ సమావేశం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు, జర్నలిస్టుల సమస్యలు, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించిన అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అరికెల రామకోటిగౌడ్‌ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా మేకల నరేష్, ప్రధాన కార్యదర్శిగా తిలకేశ్వరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా గాజుల పండరి, కోశాధికారిగా కానూరి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.అదేవిధంగా సలహాదారులుగా కొప్పుల గంగాధర్, ఆప్టే గణేష్, కాదేపురం గంగాధర్, ఆకునూరి కిరణ్, మేకల రవి, కర్ణకంటి ప్రవీణ్ కుమార్‌లను ఎంపిక చేశారు. సభ్యులుగా సాయిలు, సాయి, శ్రీనివాస్, ఖాసీం, నజీర్, నగేష్, అశోక్‌లను ఎన్నిక చేశారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు తమ బాధ్యతలను నిర్వర్తించనుందని సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అరికెల రామకోటిగౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పని చేస్తామని, అవసరమైతే అధికారులతో చర్చించి సమస్యలకు పరిష్కారం తీసుకువస్తామని అన్నారు.



ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఐకమత్యంతో కలిసి పనిచేస్తూ జర్నలిస్టుల హక్కులను కాపాడటంతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే నూతన కార్యవర్గానికి మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌తో పాటు ఇతర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేసి సంఘం అభివృద్ధికి కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

## ఆశా వర్కర్ల అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బజార్ హత్నూర్, మార్చి, 10(డిడి9న్యూస్ ):-**

బజార్హత్నూర్ మండలం కేంద్రంలోని ఏఐటీయుసి ఆదిలాబాద్ జిల్లా మహిళా కార్యదర్శి చంద్రకళ, జిల్లా కార్యదర్శి కీర్తి వెంకటరమణ అధ్వర్యంలో బజార్హత్నూర్ లో మంగళవారం రోజు ఆశా వర్కర్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.అంతకు ముందు మండలంలోనిఆశా వర్కర్ల సమావేశం నిర్వహించి, వారి సమస్యలను చర్చించారు.అనంతరం ఆశా వర్కర్ల మండల కమిటీ ని ఎన్నుకొన్నారు . ఈ సందర్భంగా హోర్కాయి ఆశవర్కర్ లక్ష్మికి శాలువా కప్పిసన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్ల తదితరులు పాల్గొన్నారు.

**బజార్హత్నూర్ ఆశా వర్కర్ల మండల కమిటీ ఎన్నిక.**

ఆశా వర్కర్ల సమావేశం అనంతరం బజార్ హత్నూర్ మండలం ఆశా వర్కర్ల మండల కమిటీని ఏఐటీయుసి అంగన్వాడీల జిల్లా కార్యదర్శి చంద్రకళ, ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి కిర్తి రమణల సమక్షంలో ఆశా సంఘం అధ్యక్షులుగా కళ, ఉపాధ్యక్షులుగా పి మణి,కార్యదర్శిలుగా కల్పనా, గంగామణిలు, సహాయ కార్యదర్శి జయమాల, గౌరవ అధ్యక్షులుగా నిఖిత, సలహా దారులుగా గంగామణి, ఛాయాబాయి, పద్మ, దృపతలు ఎన్నిక అయ్యారు.






## రైతువేదికలో మట్టి షాంపిల్ల సేక రణ పరీక్షలు -తదితర అంశాలపై అవగాహన.

**బజార్హత్నూర్, మార్చి 10(డిడి9వార్త ):-**

బజార్హత్నూర్ మండల కేంద్రంలోని రైతువేదికలోమంగళ వారం రోజు రైతునేస్తంకార్య క్రమంలోభాగంగా "మట్టిషాంపిల్లసేకరణమట్టిపరీక్షలు " అనే అంశంపై అవగాహన 3కల్పించినారు.ఈ కార్యక్రమం ఇఫ్కో కంపెనీ ప్రతినిధి, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ప్రతీ రైతు దుక్కిదున్నీ పంట విత్తని భూమి లోపల నుంచి మట్టి షాంపిళ్లను సేకరణ చేసుకొని దానిని కవర్లలో భద్ర పర్చి వ్యవసాయ క్షేత్ర లాబోరేటరీకి పంపి, పరీక్షలు జరిపిన పిదప ఆ వ్యవసాయ భూమిలో ఎలాంటి ఎరువులు, రసాయన పదార్థాలున్న విషయం తెలుస్తుంది. దాన్ని బట్టి అపోలంలో గతంలో ఏ పంటలు వేశారు. మునుముందు ఎలాంటి పంటలు వేస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చు అని నిర్ధారించుకుంటున్నట్లయితే రైతులు అధిక లాభం తక్కువ పెట్టుబడులు పెట్టి లబ్ది పొందవచ్చని అధికారులు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు సంతోష్ కుమార్, శ్రీకాంత్,ఇఫ్కో ప్రతినిధి,వ్యవసాయ అనుభవం గల పెద్దలు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.







## బలంపూర్లో పశువులకు ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం ఆరంభం.

**బజార్ హత్నూర్, మార్చి, 10(డిడి9న్యూస్ ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని బలన్పూర్ గ్రామంలో & శ్రీరామ్ గోశాలలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల శిభిరంను మంగళవారం రోజు ఉదయం ఆ శాఖ నిర్వహించారు.ఈ కార్యక్రమం లోగిర్నూర్ గ్రామఉప సర్పంచ్ జి.రాజేందర్, డాక్టర్ పర్వేజ్ అహ్మద్,సిబ్బంది సి. హెచ్ అరవింద్, మారుతీ, దుర్గాజీ,పశువుల యజమానులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.




## చల్లటి కబురు...ఈ నెల 16 నుంచి వర్షాలు.

**బజార్హత్నూర్ (డిడి9వార్త ):/**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకుచల్లటి కబురు అందింది.తెలంగాణ రాష్ట్రంలో ఎండలు దంచి కొడుతోన్న ఈ తరుణంలో అకాల వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నెల 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దాదాపు వారం రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉరుములతో కూడిన వడగళ్ల వర్షం పడే ప్రమాదం కూడా ఉన్నట్ల తెలిపారు. వాతావరణ శాఖ నిపుణులు.రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, నల్గొండ లాంటి జిల్లాల్లో కొన్నిచోట్ల వడగండ్ల వర్షాలు పడే ప్రమాదం ఉంచి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల చివరి దాకా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతాయని కూడా తెలిపారు. ముఖ్యంగా ఏప్రిల్ మాసంలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చు అని స్పష్టం చేశారు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ వరకు పొడివాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య నమోదుఅవుతున్నాయి. మధ్యాహ్నం అయింది.అంటే చాలు.. విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. బయట కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. ఇంకా రాత్రి తీవ్రమైన ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు.



## సర్వీస్ 6 సంవత్సరాలు పూర్తి సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ బరంగేడ్గి పాఠశాలకు పుస్తకాల విరాళం

**బీర్కూర్, మార్చి 10(డిడి9 వార్త):**

బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడు గైని సంతోష్ తన సర్వీస్ 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థుల జ్ఞానార్జన కోసం పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కథల పుస్తకాలు, ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు మరియు డిక్షనరీలను పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి కథల పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని గైని సంతోష్ తెలిపారు. అలాగే స్పోకెన్ ఇంగ్లీష్ మరియు డిక్షనరీలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. మన పేదరికాన్ని నిర్మూలించాలంటే మనకు ఉన్న అత్యున్నతమైన ఆయుధం విద్యనే అని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు అన్వేష్, గాజుల సంతు గైని సంతోష్ సేవాభావాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.




## ఇకపై పొలాలకు గడ్డిమందు కొనాలంటే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి.

**ఆదిలాబాద్,మార్చి 10,(డిడి9న్యూస్ ):-**

పంటపొలాల్లో కలుపు నివారణకు ఉపయోగించే గడ్డిమందు కొనుగోలుపై నిబంధనలు విధించనున్న తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అధికారులు పొలాలను పరిశీలించి,గడ్డి మందు అవసరమైతే ప్రిస్క్రిప్షన్ ఇవ్వాలని,దాని ఆధారంగా రైతులు గడ్డిమందు కొనుగోలు చేయాలని ఆదేశాలు








# క్రమశిక్షణ, సహనానికి నిదర్శనం రంజాన్ మాసం: సీపీ పి. సాయిచైతన్య

**బోధన్, నిజామాబాద్ 10 మార్చి(డీడీ9 వార్త) :**

రంజాన్ మాసం ముస్లిం సోదరుల పవిత్రతకు, క్రమశిక్షణకు నిదర్శనమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో అప్నా ఫంక్షన్ హాల్ వద్ద ముఫ్తీ అతిక్ హైమద్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సీపీ, అనంతరం మౌలానా సయ్యద్ అబ్దుల్ బాకీ నిర్వహించిన దువాలో భాగస్వాములయ్యారు. ప్రార్థనల అనంతరం జరిగిన ఉపవాస విరమణ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయిచైతన్య ప్రసంగిస్తూ రంజాన్ మాసం యొక్క గొప్పతనాన్ని, ఆ మాసంలో అనుసరించే జీవన విధానాన్ని విశ్లేషించారు. రంజాన్ అంటే కేవలం ఉపవాసాలు ఉండటం మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరూ తమ మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనిషిలో క్రమశిక్షణ, ఓర్పు, సహనం మరియు తోటి మనుషుల పట్ల కరుణాభావం పెంపొందుతాయని ఆయన తెలిపారు. పేదలకు సాయం చేయడం, అభాగ్యులను ఆదుకోవడం వంటి గొప్ప విలువలు ఈ పవిత్ర మాసంలో మరింతగా ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని, ప్రజలందరూ సోదరభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. బోధన్ పట్టణం అన్ని వర్గాల ప్రజల కలయికతో ఎంతో ప్రత్యేకమైనదని, ఇదే ఐక్యతను కొనసాగిస్తూ జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పట్టణానికి మరింత పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పోలీసులకు ప్రజలు ఎప్పుడూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, భాస్కరాచారి, మనోజ్, మహేష్, హబీబ్‌తో పాటు ఎంఐఎం ప్రెసిడెంట్ మీర్ ఇలియాస్ అలీ, కౌన్సిలర్లు మునిషీర్ బాబా, మీర్ గౌస్, ఆసిఫ్ సుల్తాన్, అడ్వకేట్ అబ్బీద్ సుఫి, మహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, మసీదు కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.








# చేతనగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీకి శ్రీమంతం – చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం

**నిజామాబాద్, పోతంగల్ మార్చి 10 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని చేతనగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణీ స్త్రీకి శ్రీమంతం కార్యక్రమం, చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల సూపరింటెండెంట్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు గుడ్లు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలను అందిస్తూ తల్లి-శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ కొమరవ్వ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింత అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నపిల్లల ఎదుగుదలకు గుడ్లు, పాలు, పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. పిల్లల ఆరోగ్యం బాగుండాలంటే తల్లిదండ్రులు కూడా అంగన్వాడీ కేంద్రాలతో అనుసంధానం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురాడి కాంత సునీల్, ఉప సర్పంచ్ యాదవరావు, తల్లులు జయ, పంచశీల, సావిత్రి, శాంతాబాయి, శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన పుష్పలత, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించిన వాగ్మారే ప్రణీత్ బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్కూల్ హెడ్‌మాస్టర్ శారజాయి అనిత, అంగన్వాడీ టీచర్లు ద్రౌపతి, నవీన హెగ్డోలి, కళావతి, వార్డ్ సభ్యులు సావిత్రి, రంజన, జ్యోతి, రాజేందర్, రాజాభాయ్, ఆయమ్మ అనిత తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ సిబ్బంది, సర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు మాజీ సర్పంచ్ గౌతమ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ తల్లులు, గ్రామస్తులు పాల్గొని గర్భిణీ స్త్రీకి ఆశీర్వాదాలు తెలియజేసి చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది.



# సూర్యప్రభ వాహనంపై భక్తులను అనుగ్రహించిన శ్రీవారు



**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్ర బ్రహ్మోత్సవాలు మూడవ రోజు అత్యంత వైభవంగా కొనసాగాయి. మంగళవారం ఉదయం శ్రీవారు సూర్యప్రభ వాహనంపై అధిష్టించి భక్తులకు కనువిందు చేశారు. వాహన సేవకు ముందు భక్తజన బృందాలు భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి భక్తిపారవశ్యంతో స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దేవనాథ జీయర్ స్వామి మాట్లాడుతూ.. సకల రోగ నివారకుడైన సూర్యుడు ఆరోగ్యకారకుడని, ప్రకృతికి చైతన్యప్రదాత అని పేర్కొన్నారు. సూర్య మండల మధ్యవర్తి అయిన శ్రీమన్నారాయణుడే సూర్యప్రభ వాహనంలో కొలువై ఉన్నారని, ఆయనను దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వివరించారు. సాయంత్రం వేళ శ్రీవారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాల వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు దిల్ రాజు దంపతులు, నరసింహారెడ్డి దంపతులు, శిరీష్ రెడ్డి దంపతులు, విజయసింహారెడ్డి దంపతులు, హరీష్ రెడ్డి దంపతులు, యజ్ఞాచార్యులు శ్రీనివాసాచార్యులు, లక్ష్మణ ఆచార్యులు, ప్రధాన అర్చకులు రోహిత్ కుమార్ ఆచార్య పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నుడా చైర్మన్, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్, సుమన్, రాంభూపాల్, రామకృష్ణ, మాజీ మేయర్ ఆకుల సుజాత, శ్రీశైలం, గన్రాజ్ తదితర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు.





# నవీపేట్ లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

**బోధన్, నిజామాబాద్ జిల్లా10 మార్చి(డీడీ9 వార్త) :**

బాలికల భవిష్యత్ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని నవీపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. బినోల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు పాఠశాలల నుంచి వచ్చిన 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు వైద్యులు ఈ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రధానమైనదని, దీనిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవడానికి ఈ టీకా ఎంతో రక్షణ కవచంలా పనిచేస్తుందని వివరించారు. 14 ఏళ్ల వయస్సులో ఈ టీకా వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే ముప్పు గణనీయంగా తగ్గుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు బల్వీర్, కావ్య, సమ్రాట్, ప్రవల్లికలు టీకా ప్రాధాన్యతను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను బాలికలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల వారీగా విద్యార్థినులను కేంద్రానికి తీసుకువచ్చి, టీకాలు వేయించేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి బాలికా ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య అధికారులు కోరారు.



# 99 రోజుల కార్యాచరణతో పోలీసింగ్ : నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**




జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాబోయే 99 రోజుల పాటు అనుసరించాల్సిన వ్యూహంపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మంగళవారం దిశానిర్దేశం చేశారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేయాల్సిన కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతోనే పెట్టుబడులు వస్తాయని, అభివృద్ధికి అదే పునాది అని ఆయన పేర్కొన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానాన్ని పక్కాగా అమలు చేయడంతో పాటు రిసెప్షన్ సెంటర్లు, వాహనాల పార్కింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని, రికార్డులను క్రమబద్ధీకరించాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సీసీటీవీ నిఘాను పెంచాలని గ్రౌండ్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రతలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేయడంతో పాటు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ దుర్వినియోగం, మహిళల రక్షణ కోసం పనిచేస్తున్న భరోసా కేంద్రం, సఖీ సెంటర్, షీ టీమ్స్ సేవలపై ముఖ్యంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీధర్ రెడ్డి, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఐటీ సెల్ మరియు కమ్యూనికేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# భీమ్‌గల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

భీమ్‌గల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాగంగా క్లబ్ అధ్యక్షుడిగా తిరునగరి పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధికారిగా బ్రహ్మానంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని పోతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మరియు జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సుధాకర్, డి.ఎస్. రవి, శ్రీనాథ్, దామోదర్, ప్రమోద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



# నీలాలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

రెంజల్ మండలం నీలా గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీని సర్పంచ్ యోగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో మూడు రోజుల పాటు ఈ టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని, రైతులు తమ పాడి పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధుల బారి నుండి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి విఠల్, పశువైద్యాధికారి డాక్టర్ నాగరాజు, గ్రామస్థులు, పాడి రైతులు పాల్గొన్నారు .



# బజార్ హత్నూర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సులు ఆపటం లేదు.

- **ఇచ్చోడ బస్సు స్టాండ్ కూడా అంతే.**

**బజార్ హత్నూర్, మార్చి 10,(డిడి9వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పరిపాలన కాలం(2000)లో అప్పటి అంచనా ప్రకారం రూపాయలు 4,50,000 నిధులతో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం నిర్మించారుఅదే సమయంలో ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలంలలో కూడా బస్సు స్టేషన్లు నిర్మాణం జరిగాయి. ఆ సమయంలో ఈ బస్సు స్టేషన్లుబస్సులతో,ప్రయనీకులతో ఎప్పుడు సందడిగా కళకళలాడుతూ ఉండేది.ప్రస్తుతం బజార్ హత్నూర్ బస్సు స్టాండ్ చిన్న బోయింది. గత వైభవం పక్కన పెడితే ప్రస్తుతం ఇచ్చోడ సొనాల ట్రిప్పులు కొట్టె ఆర్టీసీ బస్సు ప్రయాణ ప్రాంగణం లోకి పోవటం లేదు. ప్రయానీకులు ప్రయాణప్రాంగణం సమీపాన గల రోడ్డు పక్కన నిల్చున్న బస్సు బస్టాండ్ వద్ద ఆపటం లేదని వారినించి ఆరోపణలు వస్తున్నవి. 26 సంవత్సరాల బస్సు స్టాండ్లో కనీసం మొరం పోయక బస్సు స్టాండ్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. వర్షాలు పడేప్పుడు కూడా బస్సులు తిరుగుతున్న స్థితి ఉన్న బస్సు బస్టాండ్ లోపలకు రాకపోయినప్పటికి కనీసం ఇక్కడ ఆపడం లేదు. శివాజీ చౌక్లో ఆపి ఇక్కడ ఆపడం లేదు. ఉట్నూర్ డిపో బస్సు అయితే మరీ ఎక్కువ చేస్తున్నట్లు ప్రయనీకులు ఆరోపణలు చేస్తున్నారు. బస్టాండ్ లో మరుగుదొడ్లు చెడిపోయి సంవత్సరాలు గడుస్తుంది. బస్టాండ్ లోపల ప్రయానీకులు కూర్చోవటానికి ఏర్పాటు చేసిన గద్దెలు, కుర్చీలు కనిపించకుండా పోయాయి. ప్రాంగణం మైదానంలో ప్రయివేట్ జేసీబీలు క్రెషర్లో పెడుతున్నారు. కరెంటు వారు సిమెంట్ స్తంబాలు పెడుతున్నారు. కానీ ఆర్టీసీ వారికి నిమ్మకు నీరెత్తి నట్లుంది. కోట్ల స్థలం ఉన్నప్పటికీ కొత్త పైసాకు పనికి రాకుండా ఉంది. ఆర్టీసీ వారు ఉపయోగం చేయుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇక్కడ ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తామని ఎప్పటినుంచో ఊరిస్తూ వస్తావున్నారు. అదంత ఉత్తమాట. చిన్న వ్యాపారం చేయువారు సైతం నిత్యం ఉపాధి పొందే వారు. ఇక్కడ బస్సు కంట్రోలర్ కూడా ఉండి బస్సుల రాకపోకల వ్యవహారంచూసుకొనే వారు కూడా. ఇక్కడ నుంచి బోథ్ షటిల్ బస్సులు, కిన్వాట్, మహోర్ పుణ్య క్షేత్రం వరకు నిత్యం బస్సులు ప్రయానీకుల రద్దీరాకపోకలు సాగించేవి. బజార్ హత్నూర్ నుంచి ఆదిలాబాద్, నిర్మల్ డిపోల బస్సు సౌకర్యాలతో పాటుగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి కిన్వాట్ వరకు బస్సును ఉట్నూర్ మీదుగా నడిపేవారు మహారాష్ట్రలోని గోండు గిరిజనులకు, తెలంగాణలోని గిరిజనులకు చుట్టరికాలు అధికంగా ఉన్న కారణంగా వారికి ఈ బస్సు సౌకర్యం ఎంతో మందికి ఉపయోగపడేది. ఇప్పుడు వారు నేరుగా బస్ సౌకర్యం లేనందునపలుచోట్లాబస్సులు, లేదా ప్రైవేట్ వాహనాలు మార్చి ప్రయాణం చేయుటతో అష్ట కష్టాలు పడి గమ్యస్థానం చేరుకొంటున్నారు.బజార్ హత్నూర్ మండలంకు తూర్పున ఇచ్చోడ,పడమర మహారాష్ట్రలోని బోడిది, కిన్వాట్ తదితర పట్టణాలు ప్రధాన వ్యాపారకేంద్రాలు వ్యాపారనిమిత్తం ఎప్పుడు జనాలు వస్తువులు కొని నేరుగా బస్సులు లేక ఆటోలు, జీపులు, టాక్సీలను ఆశ్రయించి సరుకులు రవాణా చేసుకొంటున్నారు.ఇప్పటికైనా ఈ బస్సు స్టాండ్ను అభివృద్ధి పర్చి బస్సులు పెంచి ఉపయోగంలోకి తేవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఈ బస్సు స్టాండ్ను తిరిగి తీసుకొనే అధికారం బజార్ హత్నూర్ పంచాయతీ అధికారులకు ఉంటుంది అని ఇక్కడ అమలులో ఉన్న 1/70 ఏజెన్సీ చట్టం చెబుతుందని పలువురు గిరిజన నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బజార్ హత్నూర్లోని పాత ప్రభుత్వ భవనాలను ఆయా శాఖల అధికారులు వినియోగించుకొననందున వాటిని తిరిగి తీసుకొని ఇతర ప్రభుత్వ శాఖలకు అప్పగించటము జరిగింది. అదే విదంగా బస్ స్టేషన్ ఏళ్లుగా అభివృద్ధి పర్చకుండా ఉంచిన పక్షంలో బజార్ హత్నూర్ మండలంలో రెవిన్యూ శాఖకు సొంత భవనం లేదు. విద్యుత్ శాఖ కు కరెంటు బిల్లుల కేంద్రం లేదు.పోస్టల్ శాఖ, కమ్యూనిటీ భవనాలు, వసతి గృహాలు ఇలా చాలా వాటికి ఇక్కడ ప్రభుత్వ భూములు లేనందున ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆ శాఖ వారు ఉపయోగంలో తేవడం లేదు. కనీసం అటుదిక్కు చూడటానికి కూడా రావడం లేదు.బస్సు స్టాండ్ శుభ్రం చేయుటకు ఒక ఆడమనిషి ఉంచి గాలికి వదలివేశారు. ఇప్పటికి సమయం మించి పోలేదని ఆర్టీసీ అధికారులు శ్రద్ధ వహించి బజార్ హత్నూర్ బస్టాండ్ ను అభివృద్ధి పర్చి బస్సులు ఆగునట్లు చూడాలని కోరుకుంటున్నారు. ఇదే పరిస్థితి ఇచ్చోడ బస్సు స్టాండ్లో కూడా ఉంది. ఇచ్చోడ మండలంలో కూడా 1/70 చట్టం అమలులో ఉన్న కారణంగా అక్కడ బస్సు లోపలకి రోడ్డుపై వంతెనల పనులు జరిగేతప్పుడు పోవడం, రావడం చేశారు. కానీ, ప్రస్తుతం ఆ బస్సు స్టాండ్ కూడా బస్సులు వెళ్ళక వెలవెల బోతోంది. ఆర్టీసీ అధికారులు స్పందించని పక్షంలో బస్టాండ్ స్తలాలు భవనాలతో సహా గోవిందా అన్నమాట తత్యం.







## హిందూ ఆలయాల జోలికొస్తే సహించేది లేదు

- **ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలోని గోపాల్‌బాగ్ ప్రాంగణంలో ఉన్న పురాతన శివాలయంలో విగ్రహాల విధ్వంసంపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గోశాల కమిటీ జనరల్ సెక్రటరీ మాస్టర్ శంకర్‌తో కలిసి ఆయన ఈ ఘటనపై విలేకరులతో మాట్లాడారు. సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గోపాల్‌బాగ్ ప్రాంగణంలోని శివాలయంలో నంది, శివలింగం వంటి పవిత్రమైన విగ్రహాలను దుండగులు ధ్వంసం చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన మండిపడ్డారు. ఘటన జరిగి మూడు రోజులు గడిచినా ఇంత వరకు నిందితులను పట్టుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రకాళి, భాగ్యలక్ష్మి, సరస్వతీ దేవి అమ్మవార్ల సాక్షిగా ప్రమాణాలు చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు హిందూ ఆలయాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని ఎమ్మెల్యే నిలదీశారు. గత 27 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, కేవలం ముస్లింలను సంతోషపెట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆరోపించారు. ఒక వర్గం వారిని బుజ్జగించే క్రమంలోనే హిందూ ఆలయాల రక్షణను గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. గోశాల భూములను ఆక్రమించి అక్రమంగా గదులు నిర్మిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం దారుణమని, వెంటనే ఆ ఆక్రమణలను తొలగించి, ఆ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి విషయాల్లో హిందువులపై కఠినంగా వ్యవహరించే పోలీసులు, ఆలయాల విధ్వంసం వంటి సున్నితమైన అంశాల్లో ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ధన్పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. ఇది ఇలాగే కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, హిందువుల ఓర్పును పరీక్షించవద్దని ఆయన హెచ్చరించారు. ఆలయాల జోలికి వస్తే లేదా కబ్జాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, ఇందూరు గడ్డపై ఇటువంటి అరాచకాలను ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- **ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య డిమాండ్**

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**



నిజామాబాద్ జిల్లాలోని మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు సకాలంలో అందకపోవడం పట్ల ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో నెలరోజులు గడిచినా వేతనాలు చెల్లించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కేవలం గ్రూపుల వారీగా వివరాలు ఇస్తేనే వేతనాలు చెల్లిస్తామంటూ అధికారులు నిబంధనలు విధించి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానాన్ని వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీలతో సంబంధం లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నేరుగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లోనే వేతనాలు జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి వేతనాలను విడుదల చేయకపోతే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన:

- **పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలో మంగళవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు స్వయంగా తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగిస్తూ.. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, సహనానికి మరియు సోదరభావానికి నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడమే గంగాజమునా తెహజీబ్ సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, నిరుపేద ముస్లిం కుటుంబాలు కూడా పండుగను ఎంతో సంతోషంగా, ఆత్మ గౌరవంతో జరుపుకోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ తోఫా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## సాలూరలో జోరుగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**బోధన్, నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**





ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక సాలూర మండల కేంద్రంలో పకడ్బందీగా అమలవుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రతను తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించింది. ఈ క్రమంలో సాలూరలోని ప్రధాన రహదారులు, వీధుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం వంటి పనులను అధికారులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం స్థానిక మహాలక్ష్మి మందిరం వద్ద భక్తుల తాగునీటి కష్టాలను తీర్చేందుకు నూతన బోరును వేయించారు. గత కొంతకాలంగా నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న స్థానికులు, భక్తుల విన్నపం మేరకు సర్పంచ్ సోక్కం లావణ్య రవి వెంటనే స్పందించి ఈ చర్యలు చేపట్టారు.

అభివృద్ధి పనులే మా ప్రాధాన్యత: సర్పంచ్ సోక్కం లావణ్య రవి

ఈ సందర్భంగా సర్పంచ్ సోక్కం లావణ్య రవి మాట్లాడుతూ, 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామంలోని ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల కల్పనకు తమ పాలనలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ రానున్న రోజుల్లో గ్రామాన్ని ఆదర్శవంతమైన సాలూరగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అధికారుల సహకారంతో ఈ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని, గ్రామస్తులందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్ పటేల్, వార్డు మెంబర్లు మోనెగారి రాజు, బోధన్ శేఖర్, సాయినాథ్, శ్రీకాంత్ గ్రామస్తులు సోక్కం రవి, రవిబాబా, బుద్దే లక్ష్మణ్, పోతుగంటి పీరాజి తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే రాక!

**బజార్హత్నూర్, మార్చి 10 (డిడి 9వార్త ):-**



బజార్ హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నేడు @ బుధవారం రోజు ఉన్నందున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వస్తున్నారని బి ఆర్ ఎస్ బజార్ హత్నూర్ మండల కన్వినర్ కానిందే రాజారామ్ తెలిపారు. నేటి ఉదయం 11:00 గంటల సమయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉందని చెప్పారు.గంగాపూర్ గ్రామానికి హనుమాన్ విగ్రహం ప్రతీ స్థాపనలో బి ఆర్ ఎస్ పార్టీ మండలములోని కార్యకర్తలు, గ్రామ పంచాయతీల సర్పంచ్ లు,మండల నాయకులు, సకాలంలో హాజరు కావాలన్నారు.

## భీంగల్ పట్టణాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం: చైర్‌పర్సన్ నాగమణి స్వామి

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త) :**

భీంగల్ పురపాలక కార్యాలయంలో మగళవారం చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందరం కలిసికట్టుగా భీంగల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో భాగంగా ముందుగా ఎజెండాలోని పలు అంశాలను కౌన్సిలర్లకు చదివి వినిపించగా వారు వాటికి ఆమోదం తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని అంశాలను కౌన్సిల్ ముందు ఉంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గోపు గంగాధర్, వైస్ చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్లు పర్స కుశలత, తోట సతీష్, గులన్నా బాలలక్ష్మి, బోదిరే లావణ్య, మమ్మద్ అంజుమ్ అలీ, సందీప్, నీలం రవి, సంగ్యా నాయక్, మల్లెల అనుపమలతో పాటు మేనేజర్ నరేందర్, డాక్టర్ అజయ్, పురపాలక, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.




## భీంగల్ సేవాలాల్ సంఘం అధ్యక్షుడిగా బాధవత్ భూషన్

**నిజామాబాద్ జిల్లా 10 మార్చి(డీడీ9 వార్త)**



భీంగల్ మండల సేవాలాల్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా బాధవత్ భూషన్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా భూక్య సిసిందర్, బనవత్ అరవింద్, జనరల్ సెక్రటరీగా భూక్య నాగార్జున, కోశాధికారిగా బాధావత్ లింబాద్రి మరియు కార్యవర్గ సభ్యులుగా దశరథ్, సుమన్ ఎన్నికయ్యారని సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, బాధవత్ భూషన్ నాయకత్వంలో సేవాలాల్ సంఘం మరింత పురోగతి సాధించి, సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గానికి సంఘం సభ్యులు అభినందనలు తెలియజేస్తూ, సంఘం అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

# రివ్యూ కమిటీ స్క్రీనింగ్ వాయిదా.. 'జన నాయగన్' మరింత ఆలస్యం



విజయ్ హీరోగా తెరకెక్కిన 'జన నాయగన్' సినిమా విడుదలకు చిక్కులు తప్పడం లేదు. జనవరిలో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రానికి చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో చివరి నిమిషంలో వాయిదా పడింది. ప్రస్తుతం దీన్ని రివైజింగ్ కమిటీకి పంపిన విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ కోసం నేడు ఈ సినిమాను సీబీఎఫ్‌సీ రివైజ్ కమిటీ వీక్షించాల్సి ఉంది. అయితే, కమిటీలో ఓ సభ్యుడి అనారోగ్య కారణంగా చివరి నిమిషంలో స్క్రీనింగ్ వాయిదా పడింది. తదుపరి తేదీ కూడా చెప్పకపోవడంతో విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

**ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ సినిమా థియేటర్.. ఇప్పుడు హైదరాబాద్‌లో..!**

అన్ని సమస్యలు తీరితే ఫిబ్రవరిలో విడుదల చేయాలని చిత్రబృందం భావించింది. తర్వాత ఏప్రిల్‌లో రిలీజ్‌కు ప్లాన్ చేసింది. ఇంకా రివ్యూ కమిటీ వీక్షించి రిపోర్ట్ ఇవ్వకపోవడంతో ఏప్రిల్‌లో కూడా సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. మరోవైపు విజయ్ పుట్టినరోజుకు దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచన ఉన్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. జూన్ 22 ఆయన పుట్టినరోజు కావడంతో జూన్ 18న దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

# నా రెమ్యునరేషన్ నాకు ఇచ్చేయండి



టాలీవుడ్ హీరోయిన్ సీరత్ కపూర్ తాజాగా తన రెమ్యునరేషన్ విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సోషల్ మీడియా వేదికగా గళమెత్తారు. రన్ రాజా రన్, రాజుగారి గది2, టైగర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ భామ, గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే, తాను నటించిన ఒక సినిమా షూటింగ్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా, ఇంకా తనకు రావాల్సిన పారితోషికం ఇవ్వలేదంటూ సదరు నిర్మాణ సంస్థపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సీరత్ కపూర్ తన ఆవేదనను పంచుకుంటూ.. "షూటింగ్ ముగిసి నాలుగు నెలలు కావస్తోంది.

కానీ ఇప్పటికీ ప్రొడక్షన్ టీమ్ నా రెమ్యునరేషన్ సెటిల్ చేయలేదు. నా కుటుంబంలో అత్యవసర వైద్య పరిస్థితి ఉందని, డబ్బులు అవసరమని వారికి మొరపెట్టుకున్నా కనీసం స్పందించలేదు. ఇంతకాలం చాలా సహనంతో ఎదురుచూశాను, కానీ ఇప్పుడు నా ఓపిక నశించింది" అని పేర్కొన్నారు. కేవలం తనకే కాకుండా, తనతో పాటు పనిచేసే టీమ్ సభ్యులకు ఇవ్వాల్సిన పారితోషికం కూడా పెండింగ్‌లో ఉందని సీరత్ వెల్లడించారు. "నా టీమ్‌కి ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ అయింది. కష్టపడి పనిచేసిన వారికి ఫలితం దక్కకపోవడం చాలా బాధాకరం. ఈ సమస్యను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి. లేకపోతే నేను చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది" అంటూ ఆ నిర్మాణ సంస్థకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. సినిమా రంగంలో పైకి కనిపించే మెరుపుల వెనుక ఇలాంటి చేదు నిజాలు ఎన్నో ఉంటాయని సీరత్ పోస్ట్ ద్వారా మరోసారి స్పష్టమైంది. పెద్ద హీరోల చిత్రాలకైతే అంతా సవ్యంగా జరుగుతుంది కానీ, ఇలాంటి చిన్న లేదా మీడియం రేంజ్ సినిమాల హీరోయిన్లకు పేమెంట్ విషయంలో చుక్కలు చూపిస్తున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. సీరత్ ధైర్యంగా స్పందించిన తీరును పలువురు అభినందిస్తున్నారు.

# అది నిశ్చితార్థం కాదు..

## కాబోయే భార్యని పరిచయం చేసిన బెల్లంకొండ



నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తనకు కాబోయే సతీమణి కావ్యను అభిమానులకు పరిచయం చేశారు. ఆమెతో ఉన్న ప్రేమానుబంధాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'నిశ్చితార్థం జరిగిందా' అని ప్రతి ఒక్కరూ అడుగుతున్నారని, ఆదివారం జరిగింది చిన్న వేడుక మాత్రమేనని తెలిపారు. సంబరాలు ఇప్పుడే మొదలయ్యాయని త్వరలోనే తేదీలను ప్రకటిస్తానని వెల్లడించారు.

'కావ్యమ్మకు... జీవితానికి ఉన్న అందమైన సమయం.. నా ప్రపంచంలోకి నిన్ను తీసుకొచ్చింది. నా జీవితంలోకి వచ్చినందుకు, సరైన సమయంలో నాపై విశ్వాసం ఉంచినందుకు, పాజిటివిటీ, రోజూ లెక్కలేనన్ని చిరు నవ్వులను నింపినందుకు థాంక్స్. నీ మోముపై కూడా చిరునవ్వులను ఎప్పటికీ వాడిపోనీయను. మనం ఎప్పటికీ కలిసి ఉండే క్షణం కోసం వేచి చూస్తున్నా. ప్రేమతో నీ శ్రీని"అని పేర్కొన్నారు. అభిమానుల ప్రేమ, సహకారమే తన ప్రపంచమని హార్ట్ సింబల్ జోడించారు.

ఆదివారం జరిగిన వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్త తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. శ్రీనివాస్‌కు కాబోయే భార్య పేరు కావ్య. హైదరాబాద్‌కు చెందిన ఆమెకు సినీ రంగంతో సంబంధం లేదు. ప్రముఖ న్యాయవాది కుమార్తె. కొన్నాళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. నిర్మాత బెల్లంకొండ సురేశ్ తనయుడైన సాయి.. వరుస చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం 'హైందవ', 'టైసన్ నాయుడు' సినిమాల్లో నటిస్తున్నారు.

# జార్జియాలో ముగించారు



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా తాజాగా జార్జియా షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా మహేశ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాల్ని తెరకెక్కించారు. ఇక దీని తదుపరి షెడ్యూల్ త్వరలోనే అంటార్కిటికాలో మొదలు కానుందని సమాచారం. ఈ అంశంపై నటి ప్రియాంక చోప్రా ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో స్పష్టత ఇచ్చింది. అంటార్కిటికాలో మహేశ్‌తో కలిసి షూట్‌లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపింది. ప్రపంచంతో పాటు కాలాన్నీ చుట్టేసే సాహసికుడి కథతో ఫాంటసీ మైథలాజికల్ సినిమాగా ఇది ముస్తాబవుతోంది. మహేశ్ ఇందులో రుద్రగా, శ్రీరాముడిగా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నారు. దీంట్లో మందాకిని అనే యాక్షన్ పాత్రలో ప్రియాంక అలరించనుండగా.. కుంభ అనే ప్రతినాయక పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ప్రకాశ్ రాజ్ ఓ శివభక్తుడిగా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తుండగా.. ఎం.ఎం కీరవాణి సంగీతమందిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్, అసలు సవాల్ ఏంటో తెలుసా?



ఈ వేసవికి చక్కటి వినోదాన్ని పంచడానికి తాను సిద్ధమంటున్నాడు 'ఉస్తాద్ భగత్ సింగ్'. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఉగాది కానుకగా మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా సెన్సార్ పూర్తి చేసుకోగా, ఎలాంటి కట్స్ లేకుండా యూ/ఏ సర్టిఫికెట్ వచ్చినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ పవన్‌కల్యాణ్ శ్రీలీల నడిచి వస్తున్న పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ మూవీ రన్ టైమ్ 2 గంటల 34 నిమిషాలుగా నిర్ణయించారు.

**ఈ వేగం సరిపోదు 'ఉస్తాద్'..**

తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చి 26న ఈ మూవీ విడుదల కావాల్సి ఉంది. 'టాక్సిక్' వాయిదాతో వారం ముందుకు జరిగింది. వరుస సెలవుల నేపథ్యంలో 'ఉస్తాద్' ముందుకు రావడం మంచి నిర్ణయమే అయినా, 'ధురంధర్2' నుంచి గట్టి పోటీ ఎదుర్కొని నిలబడాలి. మూవీ విడుదల, టికెట్స్ విషయంలో 'ధురంధర్2' చాలా స్పష్టంగా ఉంది. ఇప్పటికే పెయిడ్ ప్రీమియర్స్ టికెట్స్ ఓపెన్ అయ్యాయి. మొదటి భాగం అంచనాలను పెంచిన నేపథ్యంలో 'పార్ట్2' బుకింగ్స్ హాట్ కేక్స్‌గా అమ్ముడవుతున్నాయి. రెగ్యులర్ షోలకు సంబంధించి టికెట్స్ ఇంకా ఓపెన్ చేయలేదు. ఈ క్రమంలో 'ఉస్తాద్' ముందున్న అసలు సవాల్ ప్రతి అప్‌డేట్ పక్కాగా ఆన్‌టైమ్‌లో తీసుకురావడమే. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్ టీజ్ మూవీపై ఆసక్తిని పెంచింది. ఇక ఇప్పుడు అసలు కార్యక్రమం ఉంది. అదే ఉస్తాద్ భగత్‌సింగ్ ట్రైలర్. దానిని అనుకున్న టైమ్‌కు పర్‌ఫెక్ట్ కట్స్‌తో ఎలాంటి ఇబ్బంది లేకుండా విడుదల చేయగలిగితే మిగిలింది ఫ్యాన్స్ చూసుకుంటారు. అలాగే ప్రీరిలీజ్ ఈవెంట్ ఎప్పుడు? ఎక్కడ పెడతారు? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. వీటన్నింటి కన్నా మరో అతి ముఖ్యమైన టాస్క్.. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ టికెట్స్. ఏపీలో ఎలాగూ ప్రీమియర్స్‌కు అనుమతి లభిస్తుంది. తెలంగాణలో పరిస్థితి ఏంటన్నది తెలియాలి. ప్రీమియర్ టికెట్స్ విషయంలో ఉన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎలా అడుగులు వేస్తుందన్నది వేచి చూడాలి.

# అవి బాధించినా నేర్చుకున్నా

విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుందీ తార. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. "సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి. నేను ఇలాంటి ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా మార్చుకుంటూ కెరీర్‌ని ముందుకు తీసుకెళ్లాలనుకుంను" అని చెప్పింది. గతంలో ప్రియాంక తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ట్రోల్స్ చేస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.



# పరిశ్రమ కోసం త్యాగం చేశాం..

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే వరుస ఫ్లాపులతో సతమతమవుతోంది. ఎలాగైనా సరే ఒక భారీ హిట్‌తో మళ్లీ ఫామ్‌లోకి రావాలని గట్టి ప్రయత్నాలే చేస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న పూజాకు, అక్కడ కూడా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' విడుదల వాయిదా పడటం ఇప్పుడు ఆమె అభిమానులను నిరాశకు గురి చేస్తోంది. వరుణ్ ధావన్ హీరోగా, సీనియర్ డైరెక్టర్ డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. మృణాల్ ఠాకూర్, మౌని రాయ్, చంకీ పాండే, రోహిత్ సరాఫ్, జిమ్మీ షీర్గిల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే, ముందుగా ఈ సినిమాను జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. కానీ జూన్ 4న 'టాక్సిక్' అనే మరో భారీ చిత్రం విడుదల కాబోతుండటంతో, అనవసరమైన పోటీ ఎందుకని భావించిన మేకర్స్ సినిమాను వారం రోజులు వెనక్కి నెట్టారు.

తాజాగా, ఈ విషయాన్ని తెలుపుతూ.. పూజా హెగ్డే తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. "ఒకే తేదీన రెండు పెద్ద సినిమాలు పోటీ పడటం కంటే, ఒకరికొకరు మద్దతుగా నిలవడం పరిశ్రమకు చాలా మంచిది. అందుకే త్యాగం చేశాం. ఆ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని గౌరవిస్తూ, మా సినిమా విడుదలను జూన్ 12కి మార్చుకున్నాము. ప్రేమ, వినోదం పంచేందుకు జూన్ 12న థియేటర్లలో కలుద్దాం" అంటూ ఒక నోట్ షేర్ చేసింది. పూజా హెగ్డేకు గత కొంతకాలంగా ఏదీ కలిసి రావడం లేదు. పెద్ద హీరోలతో చేసిన సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతున్నాయి. ఇలాంటి సమయంలో ఆమె ఎంతో ఆశలు పెట్టుకున్న 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' మూవీ కూడా వాయిదా పడటంతో, ఆమెకు బ్యాడ్ టైమ్ నడుస్తోందని ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. జూన్ 12న విడుదల కాబోతున్న ఈ సినిమాతోనైనా పూజా హెగ్డే మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కుతుందో లేదో అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభాస్ ఆతిథ్యానికి ఫిదా అయిన మలయాళ డైరెక్టర్..

# క్రేజీ కాంబోపై ఫిక్స్ అయ్యిందా!



పాన్ ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్ - మలయాళ టాలెంటెడ్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ మధ్య జరిగిన తాజా సమావేశం ఇప్పుడు సినీ వర్గాల్లో సెన్సేషన్‌గా మారింది. హోంబలే ఫిల్మ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీ, రాబోయే రోజుల్లో ఒక భారీ ప్రాజెక్టుకు నాంది కానుందా? అనే చర్చలకు తెరలేపింది. నిన్న రాత్రి జరిగిన ఈ సమావేశానికి సంబంధించిన విశేషాలను దిన్‌జిత్ అయ్యతాన్ తన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "సూపర్‌స్టార్ ప్రభాస్‌తో అద్భుతమైన సాయంత్రం గడిచింది. గొప్ప సంభాషణలు, నవ్వులు, రుచికరమైన డిన్నర్ మధ్య ఈ మీటింగ్ సాగింది. ముఖ్యంగా ప్రభాస్ గారు వడ్డించిన 'ప్రాన్స్ బిర్యానీ' అమోఘం! మీ అద్భుతమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు ప్రభాస్ సార్. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన విజయ్ సార్, హోంబలే ఫిల్మ్స్‌కు నా కృతజ్ఞతలు" అంటూ దిన్‌జిత్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

మలయాళ చిత్ర పరిశ్రమలో విభిన్నమైన కథలతో గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ దిన్‌జిత్. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన కిష్కింధ కాండం (2024) మిస్టరీ థ్రిల్లర్‌గా వచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఇది డిస్నీ+ హాట్‌స్టార్‌లో ట్రెండ్ అవుతోంది. ఏకో (2025) సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. కేవలం 25 రోజుల్లోనే రూ.23.93 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించి 2025లో మోస్ట్ ప్రాఫిటబుల్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఇటీవల తమిళ స్టార్ ధనుష్ కూడా 'ఏకో' చిత్రాన్ని 'మాస్టర్‌పీస్' అని కొనియాడటం విశేషం.

ప్రభాస్ ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్‌తో భారీ 'మల్టీఫిల్మ్ డీల్' కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరి కాంబినేషన్‌లో మరిన్ని సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే హోంబలే ఫిల్మ్స్ స్వయంగా దిన్‌జిత్ అయ్యతాన్‌ను ప్రభాస్‌తో కలిపించడంతో, వీరిద్దరి కాంబోలో ఒక విభిన్నమైన థ్రిల్లర్ మూవీ రాబోతుందనే అంచనాలు ప్రేక్షకుల్లో పెరుగుతున్నాయి. ప్రభాస్ ఇమేజ్ - దిన్‌జిత్ మేకింగ్ స్టైల్ కలిస్తే ఇండియన్ స్క్రీన్‌పై మరో అద్భుతం ఆవిష్కృతం కావడం ఖాయం అని అభిమానులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పిన మీనాక్షి చౌదరి..



ప్రజెంట్ టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా దూసుకుపోతుంది యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి. 'లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం' వంటి వరుస బ్లాక్ బస్టర్స్ తర్వాత ఈ అమ్మడు రేంజ్ అమాంతం పెరిగిపోయింది. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు అనౌన్స్ చేస్తూ సందడి చేస్తుంది. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి చౌదరి తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పి వార్తల్లో నిలిచింది.

'నన్ను పెళ్లి చేసుకునే వ్యక్తికి వ్యవసాయం అంటే ఇష్టం ఉండాలి.. కనీసం 100 ఎకరాల భూమి ఉండాలి. అతనికి వంట చేయడం, బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం కూడా తెలిసి ఉండాలి. అదనంగా, ఇంటి బాధ్యతలన్నీ అతనే చూసుకోవాలి' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మీనాక్షి కామెంట్స్ వైరల్ అవుతుండగా.. నీకు కావాల్సింది భర లేక పాలేరా అని, సరిపోతాయా ఇంకేమైనా కావాలా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా.. మీనాక్షి ప్రస్తుతం నాగచైతన్యతో పాటు నవీన్ పొలిశెట్టితో కూడా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాల షూటింగ్ సరవేగంగా జరుగుతున్నాయి.